## రేషన్‌కార్డు

4వ పేజీ తొరవ

నిత్యావసర ధరలు చుక్కలంటుతున్న ఈ రోజుల్లో సామాన్య, మధ్యతరగతి ప్రజలు అన్ని వస్తువులు బహిరంగ మార్కెట్‌లో కొని తినలేని పరిస్థితి. కాని రేషన్‌షాపుల ద్వారా ఇస్తున్న రేషన్‌లో బియ్యంలో కోత. కిరోసిన్‌కు సిటీ డీలర్ వద్దకు వెళ్లాలి. చక్కెర, గోధుమలు ఎప్పుడిస్తారో తెలియదు. ఇటీవలే జిల్లా మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డితో పాటు, జాయింట్ కలెక్టర్ కార్తికేయిల్, బోగస్ కార్డులు పట్టుకున్న స్థానేకొత్త కార్డులతో కలిపి మరికొన్ని కొత్త కార్డులిస్తామని ప్రకటించారు. వాస్తవం వీటిని కార్డులు లేనివారికిస్తే ఎంతో ప్రయోజనకరంగా వుంటుంది. దీనికితోడు 1997కే కాలం తీరిపోయివున్న పాత కార్డులస్థానే, కొత్త కార్డులిచ్చే ప్రక్రియను జిల్లా అధికారులు ప్రారంభిస్తే బాగుంటుంది.

### జన్మభూమిలోనే పనిచేస్తున్న తూ.కొ.శాఖ

తూనికలు, కొలతల శాఖాధికారులు మరీ సోంబేరులై పోయారు. జిల్లాలో వేల సంఖ్యలో వ్యాపార సంస్థలు పెరిగిపోయి వాటిలో వినియోగించే ఎలక్ట్రానిక్, మామూలు త్రాసుల్లో లోపాలు, తూకపు రాళ్ల బరువులు తగ్గిపోతున్నా పట్టించుకొనేవారు లేకుండా పోయారు. నిత్యం వందల సంఖ్యలో కేసులు నమోదు చేసే అవకాశం వున్నా లంచాలను తినమరిగి, అప్పుడప్పుడే తామున్నామనిపిస్తున్నారు. జన్మభూమి కార్యక్రమంలో పని చేసినట్లులెక్కలు చూపించాలి కాబట్టి ఒకటి అరా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకొంటున్నారు. తూనికలు కొలతల శాఖాధికారులు 1తేది 7 కిరాణా దుకాణాలు, ఒక కూల్‌డ్రింక్ షాపు, వైన్ షాపు, మరొక ఫ్యాక్టరీ, మాంసం అమ్మే నాలుగు షాపులపై, 2తేది 11, 3తేది ఇంకో11 కేసులు నమోదు చేశారు. ఈ శాఖాధికారులకు నెల్లూరు ఎసి కూరగాయల మార్కెట్, ట్రైకస్‌రోడ్డులోని చేపలు, మాంసం మార్కెట్‌లకు దారి ఎందుకు కనపడలేదో అర్థం కావడం లేదు.

### ధాన్యం, బియ్యానికి పర్మిట్ అక్కరలేదు!

ధాన్యం, బియ్యాన్ని రాష్ట్రంలోనూ, రాష్ట్రం వెలుపలకు రవాణా చేయనువున్న ఆంక్షలన్నీ తొలగించినట్లు జాయింట్ కలెక్టర్ కార్తికేయిల్ చెప్పారు. జిల్లాలోని మిల్లర్ల తోపాటు ఎవరైనా ధాన్యం లేదా బియ్యం తీసుకొని వెళ్లేందుకు ఎటువంటి పర్మిట్ తీసుకోనక్కరలేదన్నారు. రాష్ట్రంలో అధికంగా వున్న ధాన్యం, బియ్యం నిల్వలను దృష్టిలో వుంచుకొని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వివరించారు.

* * *

హర్ష రెస్టారెంట్
వెజ్ & నాన్ వెజ్
పొగతోట సెంటర్, నెల్లూరు . 1

నెల్లూరు టౌన్, పొగతోట సెంటర్లో 20.8.2000 తేది
ఆదివారం ఉదయం 11-10 నుండి 11-14 లోగా
శుభారంభం

ప్రారంభకులు
శ్రీ ఆనం వివేకానందరెడ్డి, ఎమ్మెల్యే, నెల్లూరు
శ్రీమతి తాళ్ళపాక అనూరాధ, మునిసిపల్ ఛైర్‌పర్సన్, నెల్లూరు

ముఖ్య అతిథులు
శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే, రాపూరు
శ్రీ కంభం విజయరామిరెడ్డి, ఎమ్మెల్యే, ఉదయగిరి
శ్రీ తాళ్ళపాక రమేష్‌రెడ్డి, మాజీ మంత్రివర్యులు

మీ ఇంటి రుచిని మరిపించే, శుచికరమైన
మాంసాహారం, శాకాహార ఫలహారం, భోజనం మా ప్రత్యేకత.

అందరికీ ఇదే మా ఆహ్వానం
యద్దల శేషారెడ్డి - యద్దల సతీష్ రెడ్డి (బిట్టి)
పార్టీలకు, డిన్నర్లకు ఆర్డర్లపై సప్లయి చేయబడును.



జననం 6.2.1917
శ్రీ వేణుంబాక వీరరాఘవరెడ్డి
మరణం 8.8.2000

ఇదం శరీరం కౌంతేయ క్షేత్రమిత్యభిధీయతే
ఏతద్యో వేత్తితం ప్రాహు: క్షేత్రజ్ఞ ఇతి తద్విద:
... భగవద్గీత

వేయి వెన్నెల రాత్రులు గడిపిన
శ్రీ వేణుంబాక వీరరాఘవరెడ్డి గారి
పవిత్రాత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ ...
పెద్దకర్మ : 19.8.2000 తేది శనివారం
నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలంలోని
స్వగ్రామమైన తాళ్ళపూడిలో జరుగును.
కావున తాము విచ్చేసి వారి ఆత్మకు
శాంతి చేకూర్చాలని మనవి.

ఇట్లు
వేణుంబాక లక్ష్మీదేవమ్మ ... భార్య

| కుమారులు - కోడళ్ళు | కుమార్తెలు - అల్లుళ్ళు | బావమరుదులు |
|---|---|---|
| వేణుంబాక దినేష్‌రెడ్డి - కమల | నిర్మల - కే.శే. యం.యల్.ఎన్. రెడ్డి<br>సునీత - గునుపాటి జనార్దన రెడ్డి | తిక్కవరపు సుబ్బరామిరెడ్డి |
| వేణుంబాక సురేష్‌రెడ్డి - శిరీష | అరుణ - గునుపాటి పద్మనాభరెడ్డి<br>ఉష - డా. ఆనం సహజానందరెడ్డి | తిక్కవరపు బలరామిరెడ్డి |

మనుమళ్ళు : రాహుల్, శశిధర్, హరిహర్, రామచైతన్య, గౌతమ్, దీపక్, పార్థవేశ్వర్, అనిరుధ్ మనుమరాళ్ళు : సునయన, దివ్య, దీప్తి, నిఖిల, శ్రీవిద్య

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zamin Ryot Press, Nellore.